# ఊరూరా కారు జోరు

- ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు
- సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గులాబీ తీర్థం పుచ్చుకుంటున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కొప్పుల మహేశ్‌రెడ్డి, కాలె యాదయ్య, నరేందర్‌రెడ్డి, అంజయ్య యాదవ్, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, మెతుకు ఆనంద్



పార్టీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

## బీఆర్‌ఎస్ పార్టీ నమ్మకానికి ప్రతిరూపం

**పరిగి :** బీఆర్‌ఎస్ పార్టీ అంటేనే నమ్మకానికి ప్రతిరూపమని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. పరిగి మండలం లఖ్నాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. లఖ్నాపూర్‌కు చెందిన ఎం.రమేశ్, కె.అంజిలయ్య, శ్రీకాంత్, అంజిలయ్య, రాజు, మొగులయ్య, కె.అంజిలయ్య, ఎస్.రాజు, కె.మొగులయ్యతోపాటు 20 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈసారి జరిగే ఎన్నికల్లో పరిగిలో బీఆర్‌ఎస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సామాన్యుల నుంచి ప్రతి ఒక్కరూ బీఆర్‌ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

### అభివృద్ధికి ఆకర్షితులై చేరికలు

**మహ్మదాబాద్ :** బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధికి ఆకర్శితులై పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి అన్నారు. నంచర్లలో ఎన్నో ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటున్న పలువురు నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమన్నారు. మోసపూరిత హామీలను ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలను నమ్మొద్దని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో హన్మయ్య, లచ్చయ్య, వెంటయ్య, విమన్న, సత్తయ్య, మంగమ్మ, నర్సమ్మ, దినకర్‌తో పాటు వారి అనుచరులు ఉన్నారు.

### బీఆర్‌ఎస్‌లో చేరిన జంగంరెడ్డిపల్లి కాంగ్రెస్ నాయకులు

**గండీడ్ :** బీఆర్‌ఎస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణను చూసి, గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్, బీజేపీల నుంచి భారీగా వలసల పర్వం మొదలైంది. తాజాగా మండల పరిధిలోని జంగంరెడ్డిపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకుని బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని గుర్తించిన ఇతర పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరేందుకు మొగ్గు చూపుతున్నారన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, సర్పంచ్ హన్మంతు, నాయకులు రాంచంద్రారెడ్డి, రమేశ్‌రెడ్డి, జోగు కృష్ణ, బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరిన తుమ్మలపల్లి గ్రామానికిచెందిన కాంగ్రెస్ నాయకులు

## అభివృద్ధి వైపే ప్రజలు

### ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**షాద్‌నగర్‌రూరల్ :** తెలంగాణ ఏర్పాటు తర్వాత జరుగుతున్న అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్ పార్టీలోకి కాంగ్రెస్, బీజేపీ నాయకులు స్వచ్ఛందంగా చేరుతున్నారని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తెలిపారు. ప్రతిపక్షాల నాయకులు భారీగా చేరుతుండడంతో బీఆర్‌ఎస్ మరింత తిరుగులేని శక్తిగా మారిందన్నారు. తుమ్మలపల్లికి చెందిన 150 మంది కాంగ్రెస్ నాయకులు, రావిర్యాలకు చెందిన 50మంది వివిధ పార్టీల నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో అమలవుతున్న వివిధ సంక్షేమ ఫథకాలే బీఆర్‌ఎస్‌కు శ్రీరామరక్షగా నిలుస్తున్నాయన్నారు. అన్ని వర్గాల ప్రజలు అభ్యున్నతికి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కిందన్నారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు.

## గులాబీమయంగా కొడంగల్

### రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

కొడంగల్, అక్టోబర్ 27 : రోజువారి చేరికలతో నియోజకవర్గం గులాబీమయంగా మారుతుందని, గ్రామ గ్రామాలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నట్లు రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కొత్తపల్లి మండలం పెద్దాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు 50 మంది మంత్రి సమక్షంలో చేరారు. అలాగే మద్దూరు మండలం గోకుల్‌నగర్‌కు చెందిన వంద మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు వేసి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ప్రతిపక్షాల నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో భారీగా చేరుతున్నారని పేర్కొన్నారు. కొడంగల్ అభివృద్ధికి పాటుపడే ప్రతి ఒక్కరూ బీఆర్‌ఎస్ పార్టీలో చేరి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో కొడంగల్‌లో గులాబీ జెండా ఎగురవేయడమే కాకుండా హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్‌ను నిలబెట్టుకుందామని తెలిపారు. పార్టీలో చేరుతున్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా నిలుస్తున్నదని తెలిపారు. పని చేసే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీలో చేరిన వారిలో అక్బర్ హుస్సేన్, దీపక్, హరికృష్ణ, ఆంజనేయులు, ప్రవీణ్, శ్రీకాంత్, వేణు, చక్రవర్తి, శ్రీనివాస్, విష్ణు, ప్రశాంత్, చరణ్, తిరుపతి, శివ, సమీర్, రాజు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన పెద్దాపురం కాంగ్రెస్ కార్యకర్తలు

## సీఎం కేసీఆర్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

### ఎమ్మెల్యే కాలె యాదయ్య

**చేవెళ్ల రూరల్ :** సీఎం కేసీఆర్‌తోనే అన్ని వర్గాలకు సమ న్యాయం జరుగుతున్నదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని ధర్మసాగర్ గ్రామానికి చెంది న 30 మంది కాంగ్రెస్ నాయకులు ఉప సర్పంచ్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో శుక్రవారం గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. చేరిన వా రిలో జి.శ్రీనివాస్‌రెడ్డి, యూత్ సభ్యులు కె.రమే శ్, అనంత్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, కుమ్మరి విఠలయ్య, గోపాల్, శ్రీశైలం, శివకుమార్, పరమేశ్, వి.రాజీ వ్ తదితరులు ఉన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లోకి భారీగా వలసలు వస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ బీఆర్‌ఎస్‌కు మద్దతుగా ఉండాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాలతి, వైస్ ఎంపీపీ శివ ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహులు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, బీఆర్‌ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఎదిరె రాములు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు మాసన్నగారి మాణిక్యరెడ్డి, రమణారెడ్డి, కృష్ణారెడ్డి, రైతు బంధు సమితి కౌ కుంట్ల అధ్యక్షుడు నాగార్జున రెడ్డి, బీఆర్‌ఎస్ మం డల ప్రధాన కార్యదర్శులు నరేందర్ గౌడ్, హ న్మంత్‌రెడ్డి, సర్పంచ్‌లు శేరి స్వర్ణలతాదర్శన్, వెం కటేశం గుప్తా, విజయలక్ష్మీనర్సింహులు, భీమ య్య, బీఆర్‌ఎస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఘని, బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు శేఖర్, బీఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నాయకులను పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

### ప్రతిపక్షాల చూపు బీఆర్‌ఎస్ వైపు

**మొయినాబాద్ :** సీఎం కేసీఆర్ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని చిలుకూరు, అప్పోజిగూడ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు శుక్రవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన వారు సీనియర్లతో కలిసి పని చేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కాలె శ్రీకాంత్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు జయవంత్, ఏఎంసీ వైస్ చైర్మన్ రవూఫ్, లీగల్ సెల్ మండల అధ్యక్షుడు సురేందర్‌గౌడ్, అప్పోజిగూడ సర్పంచ్ సురేశ్, నాయకులు చదువు రాంచందర్, వెంకటేశ్, నవీన్, జయవర్ధన్, నరేశ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ ప్రభంజనంతో ప్రతిపక్షాలు కొట్టుకుపోతాయి

### వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్

**మర్పల్లి :** బీఆర్‌ఎస్ ప్రభంజనంతో ప్రతిపక్షాలు కొట్టుకు పోవడం ఖాయమని బీఆర్‌ఎస్ పార్టీ జిలా అధ్యక్షుడు, వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం మండలంలోని పంచాలింగాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు శంకర్ రెడ్డితో పాటు మాజీ ఎంపీటీసీ మల్లేశం, సీనియర్ నాయకులు, బాగయ్య, మహేశ్, ప్రవీణ్ యాదవ్, వార్డు సభ్యుడు పాపయ్యతో పాటు 500 మంది నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాలను ఇంటింటికీ చేరవేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మధుకర్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ప్రభాకర్ గుప్తా, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు అశోక్, రాచయ్య, మాజీ సర్పంచ్ రాందాస్ గౌడ్, ఉప సర్పంచ్ మహేందర్, మాజీ ఎంపీటీసీ అశోక్, వార్డు సభ్యుడు మొగులయ్య, రవీందర్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఆనంద్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన శంకర్‌రెడ్డితో పాటు పంచలింగాల నాయకులు

## తిరుగులేని శక్తిగా బీఆర్‌ఎస్

### ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**యాచారం :** మండలంలో బీఆర్‌ఎస్ పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని మేడిపల్లి నక్కర్త గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు శుక్రవారం బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి పాచ్చ భాష ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ పందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమం, నూతన మ్యానిఫెస్టోకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి అధిక సంఖ్యలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో కలకొండ బీరప్ప, కలకొండ మల్లేశ్, శేఖర్, మల్లేశ్, వెంకటేశ్, అచ్చయ్య, రవి తదితరలు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేశ్‌గౌడ్, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ శివలీల, పీఏసీఎస్ డైరెక్టర్లు భాష, మక్కపల్లి స్వరూప, నాయకులు మొరుగు రమేశ్, దోస మహేశ్, కిషన్, కరుణాకర్, శ్రీశైలం, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మేడిపల్లి నక్కర్త నాయకులు, కార్యకర్తలు